నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

ఆదివారం 19 నవంబర్ 2023 SUNDAY, NOVEMBER 19, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12




ఆలేరు మండలం కొలనుపాకలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

# 'సారీ'తో సరి..

## తెలంగాణ అమరులను అగౌరవపరిచిన చిదంబరం

పదేండ్ల తర్వాత ఎన్నికల్లో ఓట్ల కోసం చిల్లర మాటలు

7లో..

ఉద్యమాలంటే కొందరు పోతారట.. కేంద్రానిది బాధ్యత కాదట

తెలంగాణ ఉద్యమం అంటేనే ఒళ్లు గగుర్పొడిచే సంఘటనలు గుర్తొస్తాయి. పోరాట స్ఫూర్తిని తలుచుకుంటే రోమాలు నిక్క పొడుచుకుంటాయి. చిన్న పిల్లల నుంచి పండు ముసలోళ్ల వరకు ఉద్యమంలో కాలుమోపి కదంతొక్కారు. తెలంగాణే శ్వాసగా, ఆశగా బతికారు. నాటి పార్టీల తీరు, సమైక్య నాయకుల వ్యవహారంతో వందల మంది ఆత్మబలిదానాలకు పాల్పడ్డారు. తమ ఆత్మార్పణంతో అయినా కాంగ్రెస్ చలించి తెలంగాణ ఇస్తుందని ప్రాణ త్యాగం చేశారు. ఇలా ఎంతో మంది అసువులు బాశారు. కానీ అమరుల త్యాగాలను కాంగ్రెస్ నేత చిదంబరం చిన్నదిగా కొట్టిపారేశారు. ఏదో మొక్కుబడిగా సారీతో సరిపెట్టారు. దీనిపై అమరుల కుటుంబ సభ్యులు భగ్గుమంటున్నారు. అమరులను అగౌరవపరిచారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

*– యాదాద్రి భువనగిరి, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ)*



కాంగ్రెస్ నేతపై అమరుల కుటుంబ సభ్యుల ఆగ్రహం

నాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కాలయాపన చేసిందే కాంగ్రెస్..

ఆంధ్రా లాబీకి తలొగ్గి పదేండ్ల పాటు నాన్చివేత

బలిదానాలతోనైనా రాష్ట్రం వస్తుందని వందల మంది ఆత్మార్పణం

ఎందరో తల్లులకు కడుపుకోత మిగిల్చిన కపట కాంగ్రెస్

నాడు హస్తం పార్టీ తీరుతోనే యువత, విద్యార్థుల ఆత్మ బలిదానాలు

# కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలి

ఆ పార్టీకి ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలే

రైతులను బిచ్చగాళ్లతో పోల్చిన రేవంత్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలి

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రజలకు పూర్తి విశ్వాసం

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

2లో..

## బీఆర్ఎస్ వెంటే సబ్బండ వర్గాలు



కాంగ్రెస్ పార్టీ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పక్కన ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

అభివృద్ధి ఎవరు చేసిండ్రో ప్రజలకు తెలుసు

ఈ ప్రాంతానికి ఐటీ హబ్‌ను మంజూరు చేసిన సీఎం కేసీఆర్

కాంగ్రెస్ మాయమాటలను నమ్మొద్దు

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

కాంగ్రెస్ నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

3లో..

## ప్రజల బాగోగులు పట్టని కాంగ్రెస్, బీజేపీ మనకొద్దు



మోత్కూరు మండలం తాటిమట్లలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, చిత్రంలో జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

కడుపులో పెట్టుకొని మనల్ని కాపాడే సీఎం కేసీఆర్ కావాలి

కాళేశ్వరం జలాలతో కరువును తరిమికొట్టిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదే

మీ సేవకుడిగా పని చేస్తున్న నన్ను మరోసారి ఆశీర్వదించండి

మోత్కూరు మండలంలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రచారం

9లో..

# రైతు భూమిపై కాంగ్రెస్ కుట్రలు

భూమాత పేరుతో అసలుకే ఎసరు తెచ్చే యత్నం

పట్టాదారు పాసు పుస్తకాల్లో మళ్లీ అనుభవదారు కాలమ్ పెడుతారట

పట్టాదారుల భూములపై కౌలు హక్కులకు కుయుక్తులు

లక్షలు, కోట్లల్లో ధర పలుకుతున్న భూములు

కాంగ్రెస్ నేతల మాటలపై రైతుల ఆగ్రహం

ధరణితోనే నిశ్చింతగా ఉన్నామంటున్న అన్నదాతలు

6లో..



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని, దాని స్థానంలో భూ మాత తెచ్చి పట్టాదారు, కౌలుదారు కాలం పొందుపరుస్తామని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అంటున్నారు. అంటే ఇప్పుడున్న ధరణితో కాంగ్రెస్ నేతలకు గిట్టుబాటు కాదన్న ధోరణిని ఆయన చెప్పకనే చెప్పినట్లుగా స్పష్టమవుతున్నది. తాము అధికారంలోకి వస్తే ఏం లాభమన్న రీతిలో కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తున్నట్లు అర్థమవుతున్నది. అందుకే పాతకాలం నాటి పటేల్, పట్వారీ వ్యవస్థ వైపు మొగ్గు చూపుతూ దానికి భూమాత అన్న పేరు తగిలించాలని యోచిస్తున్నారు. భూముల విలువలు లక్షల నుంచి కోట్లకు చేరుతున్న తరుణంలో తిరిగి పట్టాదారు పాసు పుస్తకాల్లో పట్టాదారు కాలంతోపాటు అనుభవదారు లేదా కౌలుదారు కాలం ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ పార్టీ చూడడంపై రైతులు మండిపడుతున్నారు. ఏడాది, రెండేండ్లు కౌలుకు ఇచ్చినంత మాత్రాన కౌలు రైతుల పేర్లు పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎలా చేరుస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూమిని కౌలుకు ఎవరూ ఇవ్వని పరిస్థితులు రావడం తథ్యమని, ఇదే జరిగితే చిన్న, సన్న కారు రైతుల ఉనికికే ప్రమాదం పొంచి ఉన్నదని క్షేత్రస్థాయి పరిస్థితులు వెల్లడిస్తున్నాయి.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ)*